అనుదినం జనపక్షం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
ఆదివారం 02 జులై 2023

విద్యార్థులకు నోట్ బుక్కుల పంపిణీ

దండేపల్లి : మార్వాడి యువ మంచ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని ద్వారక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.40వేల విలువ గల నోటుబుక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రద మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ చేయడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు పాఠశాలలో చేపట్టాలని కోరారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ చేస్తున్నామని, మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు గోపాల్ వ్యాస్, నీలేస్ కచవాల్, పవన్ తివారి, రాజేష్ వ్యాస్, అమిత్ ఆదిత్య కిషోర్ రాజా శాంతిలా, సూర్యప్రకాష్, స్థానిక నాయకులు శంకర్‌రావు, కర్నాల రాజమౌళి పాల్గొన్నారు.



గనుల్లో రక్షణపై అవగాహన కార్యక్రమాలు

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని గనులలో రక్షణపై శనివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జీఎం సేఫ్టీ కార్పొరేట్ ఆదేశాలనుసారం నా భద్రత నా బాధ్యత, నా భద్రత నా కుటుంబ బాధ్యత అనే అంశంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎస్ఆర్‌పి 3,3ఏ గనిలో గని డిప్యూటీ జనరల్ మేనేజర్ సంతోష్‌కుమార్, ఆర్కే-6 గనిలో గని మేనేజర్ తిరుపతి, శ్రీరాంపూర్ ఉపరితల గనిలో కాలరీ మేనేజర్ సుధీర్ జక్కులవార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులందరూ తమ పని స్థలాల్లో రక్షణతో కూడిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. విధులకు ద్విచక్ర వాహనంపై బయలుదేరినప్పుడు ప్రతి ఉద్యోగి హెల్మెట్ తప్పక ధరించాలని పేర్కొన్నారు. ఈ రక్షణ అవగాహన సదస్సులు జులై 31 వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

బీమా..కనిపించని ధీమా..!

- మూడేండ్ల నుంచి నిలిచిపోయిన ఫసల్ బీమా
- ప్రకృతి విపత్తులతో ఏటా నష్టపోతున్న రైతులు
- పంటలకు ఇన్సూరెన్సు లేక పరిహారానికి ఆటంకం
- ఇప్పటికైనా సౌకర్యం కల్పించాలని కోరుతున్న రైతులు

పంటల బీమా లేకపోవడంతో రైతులకు ధీమా లేకుండా పోతోంది. ప్రకృతి విపత్తులతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం పరిహాసంగా మారుతోంది. ప్రభుత్వం మూడేండ్ల నుంచి ఫసల్‌బీమా పథకం నుంచి తప్పుకోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్సు కంపెనీలకు తన వాటా జమ చేయకపోవడంతో సంబంధిత కంపెనీలు రైతులకు పరిహారం చెల్లించడం లేదు. ఫలితంగా అతివృష్టి..అనావృష్టి కారణంగా పంటలు నష్టపోయినా ఏమీ చేయలేని దుస్థితిలో అన్నదాతలు ఉన్నారు. పరిహారం విషయంలో ప్రభుత్వాలు సైతం చేతులెత్తేయడంతో గత్యంతరం లేక అన్నదాతలు నష్టాన్ని భరించాల్సి వస్తోంది. మరోపక్క రైతులు మాత్రం పంటలకు ఇన్సురెన్సు సౌకర్యం కల్పిస్తేనే భరోసా ఉంటుందని కోరుతున్నారు. కానీ ప్రభుత్వాలు మాత్రం స్పందించకపోవడంతో అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో అధికశాతం రైతులు వర్షాధారం మీదనే ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. సరిపడా వర్షం కురిస్తేనే పంటలు సమృద్ధిగా పండుతాయి. కొంచెం ఎక్కువైనా..తక్కువైనా పంటలకు నష్టం వాటిల్లడమనేది సాధారణంగా మారింది. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వాతావరణ పరిస్థితులు భిన్నంగా ఉంటాయి. ఎప్పుడు వర్షం పడుతుందో..ఎప్పుడు ఎండలు మండుతాయో తెలియని పరిస్థితి ఉంటుంది. జిల్లాలో ఏ సంవత్సరం కూడా నష్టం వాటిల్లకుండా పంటలు పండిన దాఖలాలు కనిపించడం లేదు. ప్రకృతి విపత్తుల కారణంగా పంటలు నష్టపోతే ప్రభుత్వం ఫసల్‌బీమా పథకాన్ని తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ప్రభుత్వం రైతులకు పంట రుణాలు అందించే సమయంలో బ్యాంకులు ఇన్సురెన్సు కింద రైతుల నుంచి ప్రీమియం తీసుకుంటారు. దీనికి రాష్ట్రవాటాతో పాటు కేంద్రం కూడా తన వాటా కింద రైతులకు జమ చేస్తుంది. అతివృష్టి..అనావృష్టి కారణంతో పంటలు నష్టపోతే సంబంధిత ఇన్సురెన్సు కంపెనీలు రైతులకు పరిహారం చెల్లించేందుకు ఆస్కారం ఉంటుంది. కానీ ఇది మూడేండ్ల నుంచి అమలు కాకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇన్సురెన్సు సౌకర్య ఉంటే విత్తనం నాటిన రోజు నుంచి 21 రోజుల్లో వర్షం కురవకపోతే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసేందుకు ఆస్కారం ఉంటుంది. ఒకవేళ 42రోజుల పాటు వర్షం రాకపోతే ప్రభుత్వమే కల్పించుకొని నష్ట పరిహారం చెల్లించాల్సి ఉంటుంది.

నష్టం జరిగితే కష్టమే..!

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 14లక్షల ఎకరాల భూమి ఉండగా సుమారు 5.50లక్షల మంది రైతులు వివిధ రకాల పంటలు పండిస్తున్నారు. 80శాతం వర్షాధారం మీదనే ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఎక్కువగా పండించే పత్తి, సోయా పంటలు ప్రతి ఏటా తీవ్రంగా నష్టపోతున్నాయి. మూడేండ్ల క్రితం వరకు ప్రభుత్వం రైతులకు బీమా సౌకర్యం కల్పించడంతో పంటలు నష్టపోయిన సందర్భాల్లో అవసరం మేర పరిహారం వచ్చేది. కానీ రాష్ట్ర ప్రభుత్వం గత మూడేండ్ల నుంచి రైతుల వద్ద నుంచి ప్రీమియం తీసుకోవడం లేదు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు అమలు చేస్తుండటం కారణంగా ఇన్సురెన్సు కంపెనీలకు తన వాటా చెల్లించడం లేదనే తెలుస్తోంది. 2020 నుంచి ఈ పథకాన్ని నిలుపుదల చేయడంతో రైతులు అవస్థలు పడాల్సి వస్తోంది. 2022 ఏడాదిలో అధిక వర్షాల కారణంగా పంటలు నష్టపోయినా రైతులకు ఎలాంట పరిహారం రాలేదు. మరోపక్క ఈ ఏడాది మార్చిలో కురిసిన వడగండ్ల వర్షానికి కూడా ఉమ్మడి జిల్లాలో వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది. కానీ బీమా కంపెనీల నుంచి పరిహారం రాలేదు. ఆ సమయంలో తీవ్రమైన విమర్శలు రావడం.. రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తడంతో రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి నష్టపోయిన రైతులను ఆదుకుంటామని భరోసా ఇవ్వడంతో పాటు ఎకరానికి రూ.10వేల చొప్పున పరిహారం చెల్లించడంతో బాధిత రైతులకు కొంత ఉపశమనం లభించింది.

ప్రభుత్వం ఇన్సూరెన్సు సౌకర్యాన్ని కల్పించాలి : సంగెపు బొర్రన్న, రైతు స్వరాజ్యవేదిక జిల్లా అధ్యక్షుడు

రైతులు గత మూడేండ్ల నుంచి విత్తనాలు వేసి నష్టపోయినా పరిహారం రాలేదు. కేంద్రం తీసుకొచ్చిన ఫసల్‌బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేస్తే రైతులకు పరిహారంపై భరోసా లభిస్తుంది. లేదంటే కేరళ, పశ్చిమ్‌బెంగాల్ ప్రభుత్వాల మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వమే నోడల్ ఏజెన్సీలతో ఇన్సురెన్సు సౌకర్యాన్ని కల్పించాలి. ఈ సౌకర్యం ఉంటే గిట్టుబాటు ధర లభించకపోయినా.. రైతులకు పరిహారం వస్తుందనే భరోసా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టిసారించి రైతులకు ప్రయోజనం కల్పించాలి.



మోదం..ఖేదం..!

గిరిజనులకు సంతోషం..గిరిజనేతరుల్లో అసంతృప్తి



వీక్లి రౌండప్

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో పోడు భూముల పంపిణీతో కొందరు సంతోషం వ్యక్తం చేయగా.. మరికొందరు అసంతృప్తికి గురవుతున్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఖరారైన నాటి నుంచి జిల్లాలో పోడు వ్యవహారంపైనే ప్రధానంగా చర్చ సాగుతోంది. ఇది వరకు ఈ సమస్యపైనే జిల్లాలో ఘర్షణలు నిత్యకృత్యంగా ఉండేవి. అటవీ అధికారులు, పోడు సాగుదారుల మధ్య వివాదాలు తలెత్తడంతో పాటు పోలీసు కేసులు నమోదయ్యాయి. తాజాగా కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ పోడు పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఆసిఫాబాద్ జిల్లాలో 47వేల మందికి పట్టాలు జారీ చేస్తున్నట్లు ప్రకటించారు. లాంఛనంగా కొందరు లబ్ధిదారులకు పంపిణీచేశారు. ఉమ్మడి జిల్లాలో 1,03,896 ఎకరాలను 37,401మందికి పోడు పట్టాలను పంపిణీ చేస్తున్నారు. ఈ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ రైతుల ఖాతాల్లో రైతుబంధు కూడా జమ చేయాలని సూచించారు. ఏండ్ల పాటు పట్టాల కోసం పోరాటం సాగించిన గిరిజనుల కల నెరవేరినట్లయింది. పోడు భూమి కోసం పోరాడిన గిరిజనులపై నమోదైన కేసులన్ని ఎత్తివేస్తామని ప్రకటించడంతో వారిలో హర్షం వ్యక్తమవుతోంది. ఉమ్మడి జిల్లాలో ఇన్నాండ్లు సాగిన పోడు వ్యవహారానికి తాజాగా తెరపడినట్లయింది.

గిరిజనేతరుల్లో అసంతృప్తి..!

గిరిజనులకు హక్కుపత్రాలు లభించడంతో వారిలో హర్షం వ్యక్తం కాగా అక్కడే నివసిస్తున్న గిరిజనేతరులకు మాత్రం నిరాశే ఎదురైంది. ఉమ్మడి జిల్లాలో 32, 119మంది గిరిజనేతరులు 99,606 ఎకరాల కోసం పోడు పట్టాలు అందించాలని దరఖాస్తులు చేశారు. కానీ ప్రభుత్వం ప్రస్తుతం వీరిని పరిగణనలోకి తీసుకోలేదు. ప్రభుత్వం గిరిజనేతరులకు పట్టాలు ఇచ్చేందుకు పలు షరతులు విధించింది. తాతముత్తాతల కాలం నుంచి అటవీ ప్రాంతంలో నివసించడంతో పాటు పోడు భూమిని సాగు చేస్తుండాలి. సుమారు 75ఏండ్లుగా అటవీ ప్రాంతంలో నివసిస్తున్నట్లు రుజువులు చూపితే వారికి కూడా త్వరలోనే పట్టాలు అందిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. కానీ పట్టాల పంపిణీ లేకపోవడంతో గిరిజనేతరుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఎందుకంటే అనేక ఏండ్ల నుంచి ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్నప్పటికీ తమకు ప్రభుత్వపరంగా రావాల్సిన ప్రయోజనాలు దక్కడం లేదని వారిలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఏండ్లుగా అక్కడే సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నా హక్కులు లభించడం లేదనే అభిప్రాయం వారిలో వ్యక్తమవుతోంది. ఇది వరకు ప్రభుత్వమే వారి దరఖాస్తులను స్వీకరించినప్పటికీ.. హక్కుపత్రాల పంపిణీకి మాత్రం వారిని పరిగణనలోకి తీసుకోకపోవడం పట్ల నిరాశకు గురవుతున్నారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు సైతం గిరిజనేతరులకు కూడా పట్టాలు అందించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది.

పేదలకు స్థలాలిచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

- పేదలకు మద్దతు తెలిపిన ప్రజాసంఘాల నాయకులు

నవతెలంగాణ-జైపూర్

రెండు నెలలుగా చెన్నూర్ మండలం బావురావుపేట్ శివారు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని ఇంటి స్థలాల కోసం పోరాటం చేస్తున్న పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పేదలను కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.3లక్షలు కాకుండా ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వడంతో పాటు ఇంటి స్థలం లేనటువంటి వారికి ఇంటి స్థలం కూడా ప్రభుత్వమే చూపించాలని డిమాండ్ చేశారు. చెన్నూర్ మండల బావురావుపేట్ శివారులో పేదలు చేపట్టిన పోరాటం పట్ల స్థానిక ప్రజాప్రతినిదులు, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. ఈ నెల 3న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో ఇంటి స్థలాలు లేని పేదలు, సొంత ఇండ్లు లేని వారు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు దుంపల రంజిత్ కుమార్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్కె మోహన్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అరిగెల మహేశ్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేశ్, రేణుక, వృత్తిదారుల సంఘం నాయకులు మణి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు భూదేవి, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు రవి, కరీమా పాల్గొన్నారు.



గ్రామీణ పేదలకు అందుబాటులో ఆర్ఎంపీల సేవలు



నవతెలంగాణ-జైపూర్

ఆర్ఎంపీ వైద్యులు గ్రామీణ పేద ప్రజలకు అందుబాటులో సేవలందిస్తున్నారని నర్వ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త పొట్బాల నాగరాజు అన్నారు. వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆర్ఎంపీ వైద్యులను మండల కేంద్రంలో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా సమయంలో గుడులు బడులు మూతపడ్డ సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఇంటింటికి వెళ్లి గ్రామీణుల యోగ క్షేమాలు అడిగి తెల్సుకోవడంతో పాటు అవసరమైన వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. స్థానికంగా అందుబాటులో ఉండి అత్యవసర సమయాల్లో వైద్య సేవలు, వైద్య సలహాలు సూచనలు అందిస్తున్న ఆర్ఎంపీలను గౌరవించుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతకాని కుల సంఘం మండల మహిళా అధ్యక్షురాలు జనగామ మంగ, ప్రధాన కార్యదర్శి సల్లూరి శ్రీనివాస్, ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ రిజిస్ట్రేషన్



నవతెలంగాణ - వేమనపల్లి

యువతను ప్రోత్సహించడానికి కాంగ్రెస్ చేపడుతున్న రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కార్యక్రమాన్ని శనివారం యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ రత్నం ప్రదీప్, మండల అధ్యక్షులు సయ్యద్ షాబీర్ అలీ ఆధ్వర్యంలో యువతకు అవగాహన కల్పించి వాళ్లతో రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల యువత ప్రతి ఒక్కరు క్విజ్‌లో పాల్గొనే విధంగా రిజిస్ట్రేషన్ చేయించాలని తెలిపారు. ఈ క్విజ్ కాంపిటీషన్‌తో విద్యార్థుల ప్రతిభతో పాటు వాళ్లకు ఉపయోగపడే విధంగా స్కూటీ, మొబైల్, లాప్‌టాప్‌తో పాటు 40 ప్రైజ్‌లు కూడా ఉన్నాయని తెలిపారు. యువత అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, 7661899899 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా క్విజ్‌కి సంబంధించిన లింక్ వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు రాంచందర్, సత్యనారాయణగౌడ్, ఇరుగురాల జగన్, మండల యువజన నాయకులు చీర్ల రాజశేఖర్‌రెడ్డి, రాము, ఎల్లల శేఖర్, దొబ్బల సంతోష్, కుబిడే రవీందర్, వెంకటేష్, నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

నస్పూర్ విద్యార్థినికి మంత్రి సన్మానం



నవతెలంగాణ-నస్పూర్

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్(ఐఐఎం) జమ్మూకాశ్మీర్లో సీటు సాధించిన సీసీసీ నస్పూర్‌కు చెందిన విద్యార్థిని కోడం వర్షిణిని మంత్రి కొప్పుల ఈశ్వర్ ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ బేగంపేటలోని ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వర్షిణిని శాలువాతో సన్మానించి, బహుమతి అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో గురుకుల విద్యాసంస్థలను ఏర్పాటు చేసి, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఒక్క మెడికల్ కళాశాల ఇవ్వకున్నా సీఎం కేసీఆర్ అన్ని జిల్లాల్లో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశారని తెలిపారు. గురుకుల విద్యాసంస్థల్లో ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి లక్షకుపైగా ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యనందిస్తుందన్నారు. ప్రతిభా గల విద్యార్థులకు కోచింగ్ ఇస్తూ ఉన్నత చదువులకు సాయం చేయడం జరుగుతుందని తెలిపారు. గురుకుల విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థానంలో ఉన్నారని, ఈ ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులాల సెక్రటరీ రోనాల్డ్ రాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ - కాసిపేట

మండలంలోని తాటిగూడ గ్రామ పంచాయతీలోని తుంగగూడకు చెందిన ముత్యాల భీమయ్యకు రూ.30వేలు, తాటిగూడెంకు చెందిన మడావి జగన్‌కు రూ.29,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అందించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తాటిగూడ సర్పంచ్ ముత్యాల స్వప్న, నాయకులు రాజయ్య యాదవ్ పాల్గొన్నారు.

మద్యం బాటిల్ తొలగింపు

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి గెస్ట్ హౌస్ పరిసర ప్రాంతాల్లో మద్యం బాటిల్‌ను అధికారులు శనివారం తొలగించారు. శుక్రవారం నవతెలంగాణలో ప్రచురితమైన వార్తకు స్పందించిన అధికారులు మద్యం బాటిల్‌ను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెస్ట్‌హౌస్ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు ఎప్పుడూ చోటు చేసుకోలేదని, ఎవరో ఆకతాయిలు పడేసి ఉంటారని తెలిపారు.

అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది : జీఎం సంజీవరెడ్డి



నవతెలంగాణ-నస్పూర్

అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని, రక్తదానం చేయడం అంటే ఒకరికి ప్రాణదానం చేసినట్లేనని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శనివారం ఆర్కే-8 డిస్పెన్సరీలో డాక్టర్ రమేష్‌బాబు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. వృత్తి శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న ఉద్యోగులు 30మంది రక్తదానం చేసినందుకు వారికి ప్రశంసా పత్రాలను జీఎం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో డాక్టర్ బిధాస్ చంద్రరాయ్ ఆరోగ్య రంగానికి అయన చేసిన సేవలకు నివాళులు అర్పించేందుకు 1991 జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మొదటిసారిగా జరుపుకున్నామని, ఆయన పుట్టిన రోజునే జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. డాక్టర్స్ డే సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా నుండి ఉత్తమ డాక్టర్‌గా ఎన్నికైన డాక్టర్ మురళీధర్‌ను ఘనంగా సన్మానించారు. వృత్తి శిక్షణా కేంద్రం శిక్షకులు రాజ్‌కుమార్ 50వ సారి రక్తదానం చేస్తున్నందుకు జీఎం ఘనంగా సన్మానించారు. ఏరియాలో ఈ సంవత్సరం 18 రక్తదాన శిబిరాలు నిర్వహించి 720 యూనిట్ల రక్తం రెడ్‌క్రాస్ సొసైటీకి అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు అబ్దుల్ ఖాదీర్, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, అధికారుల సంఘం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఏవీ రెడ్డి, డిజీఎం పర్సనల్ అరవింద రావు, క్వాలిటీ మేనేజర్ కె వెంకటేశ్వరరెడ్డి, ఎంవీటీసీ మేనేజర్ రామారావు, డాక్టర్లు వేదవ్యాస్, డాక్టర్ లోకనాథ్‌రెడ్డి, డాక్టర్ స్వప్న, బ్లడ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలల్లో బుక్స్ దందా ఆపాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిందాల్వర్ సతీష్



నవతెలంగాణ-కెరమెరి

ప్రయివేటు పాఠశాలల్లో పుస్తకాల అమ్మకం దందాను ఆపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిందాల్వర్ సతీష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నాయని, అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో బుక్స్ మాత్రమే కాకుండా నోట్ బుక్కులు సైతం అమ్ముతూ అమాయక విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. స్పెషల్ ఫీజుల పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా హక్కు చట్టానికి విరుద్ధంగా కొనసాగుతున్న పాఠశాలలను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాఫర్, నాయకులు వాడై తిరుపతి, నితీష్, మారుతి పాల్గొన్నారు.

అధికారులు, ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ - రెబ్బెన

ఖైరిగూడలో గని ఆవరణలో నా భద్రత నా బాధ్యత - నా భద్రతే నా కుటుంబ బాధ్యతని సురక్షితమైన పని విధానాలు, పద్ధతుల అమలుపై(సేఫ్టీ జీఎం) జీపీఏ రీజియన్ కెహెచ్ఎన్ గుప్తా ఉద్యోగులకు, కార్మికులకు మొదటి షిఫ్టులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెహెచ్ఎం గుప్తా మాట్లాడుతూ సింగరేణిలో ఎక్కువ ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని, దీన్ని తగ్గించడానికి రక్షణ సంస్కృతిని పెంచాలని, అందులో భాగంగా ఇంటి నుండి పనికి ద్విచక్ర వాహనపై వచ్చేటప్పుడు హెల్మెట్ ధరించాలని, పని స్థలాల్లో హెల్మెట్, షూలు ధరించి అన్ని రకాల రక్షణ పరికరాలను ధరించాలని అధికారులకు, సూపర్‌వైజర్లకు సూచించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ తిరుమలరావు, ప్రాజెక్టు ఇంజనీర్ రాజాజీ, ఖైరిగూడ మేనేజర్ ప్రవీన్ పాంటింగ్, సేఫ్టీ ఆఫీసర్ రాజేశ్వర్‌రావు, ఇంజనీర్‌లు నరేష్, శంకర్, చుక్కయ్య, టీబీజీకేయస్ ఫిట్ కార్యదర్శి కార్నాదం వెంకటేశం, టీబీజీకేయస్ జీఎం కమిటీ మెంబర్ సభ్యులు ఎం.వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, డీవైపీఎం వేణు పాల్గొన్నారు.

నేడు బీజేపీ సమావేశం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

భారతీయ జనతాపార్టీ సమావేశాన్ని ఆదివారం కాగజ్‌నగర్‌లోని పటేల్ గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కె శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు. పార్టీ ప్రస్తుతం నిర్వహిస్తున్న మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని, దీనికి జాతీయ నాయకులు, మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌ఛార్జి పి. మురళీధర్‌రావు హాజరు కానున్నట్లు తెలిపారు. ఉదయం పది గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని వారు సూచించారు.

ఆర్జీయూకేటీ అధ్యాపకుడికి డాక్టరేట్

నవతెలంగాణ-బాసర



ఆర్జీయూకేటీ యూనివర్సిటీలో మ్యాథమెటిక్స్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహించే అధ్యాపకుడు కుమార్ రాగుల, కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ అవార్డు ప్రధానం చేసింది. శనివారం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వెంకటరమణ డాక్టరేట్ అవార్డు పొందిన అధ్యాపకుడు కుమార్ రాగులకు అభినందనలు తెలిపారు. యూనివర్సిటీలో ఇప్పటికే చాలామంది డాక్టరేట్ అవార్డులు పొంది ఉన్నారని మరొక అధ్యాపకుడు పీహెచ్డీ అవార్డు పొందడం పట్ల వీసీ వెంకటరమణ హర్షం వ్యక్తం చేశారు. పరిశోధన రంగంలోనూ నాణ్యమైన విద్యను అందించడంలోనూ వీరి పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. కుమార్ రాగులకు ఆధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కడెం



నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ వద్ద మండలంలోని పలువురు లబ్దిదారులకు ప్రభుత్వ మంజూరు చేసిన కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే శనివారం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు జీవన్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మెన్ కానూరు సతీష్, నిర్మల్ జిల్లా జెడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండీ రఫీక్, మండలంలోని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదివాసీ మహిళపై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఐటీడీఏ డైరెక్టర్ మర్సకోల బాపురావు డిమాండ్ చేశారు. ఆదివాసీ తోటి బిరుదు గోండ్ యువసేన ఆధ్వర్యంలో శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీ మహిళపై జరిగిన ఘటనపై ఉన్నతాధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు మర్సకొల హనుమంతు, చహకటి కిరణ్, మర్సకొల అశోక్, కుమురం. మోతీరం, మెస్రం మారుతి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ-నిర్మల్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సింగారి వెంకటేష్ శనివారం ఓ ప్రకటనలో కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో కనీస సౌకర్యాలు లేక రోగులు, ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాగడానికి మంచినీరు, లేక ప్రయివేటు కిరాణా దుకాణాల్లో కొనుక్కునే పరిస్థితి ఉందని, మరుగుదొడ్లు, మూత్రశాలలు సరిగ్గా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. బెడ్లపైన బెడ్ షీట్ లేక గంటల తరబడి రోగులు వేచి ఉండే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా సీటీస్కాన్ ఉన్న సంబంధిత టెక్నీషియన్‌లు, ప్రత్యేక వైద్య సిబ్బంది లేక నిరూపయోగంగా ఉందని తెలిపారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బందికి సన్మానం



నవతెలంగాణ-నార్నూర్

జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా నాగల్‌కొండ సబ్‌సెంటర్ పరిధిలో వైద్యసేవలు అందిస్తున్న వైద్య సిబ్బందికి మరప్పగూడ గ్రామపంచాయతీలో శనివారం స్థానిక సర్పంచ్ కుమ్ర యాదవ్‌రావ్, నాయకులు కుమ్ర రాహుల్‌లు శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది రోగుల ప్రాణాలు కాపాడేందుకు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పనిచేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. వైద్యసేవలు అందిస్తునందుకు పంచాయతీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో ఉపసర్పంచ్ అఫ్జల్ ఖాన్, గ్రామ పటేల్ ఇస్రు, సూపర్ వైజర్ చౌహన్ చరణ్‌దాస్, అదీప్, మాన్కుబాయి, విమల, హెల్త్ అసిస్టెంట్ బాపూరావ్, ఆశా కార్యకర్తలు జంగుబాయి, భోజ్జుబాయి పాల్గొన్నారు.

బాసరలో ఘనంగా గురుపౌర్ణమి ఉత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-బాసర

సరస్వతిదేవి అమ్మవారి సన్నిధిలో శనివారం గురుపౌర్ణమి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 10 గంటలకు అమ్మవారి సన్నిధిలో మంగళవాయిద్యాలతో ఆలయ స్థాన చార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి అర్చకులు వేద పండితుల వేద మంత్రోచ్చారణలతో శాంతిపటం, దీక్ష సంకల్పం, విగ్నేశ్వరపూజ, దేవతా స్థాపనతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. కలశ పూజ కార్యక్రమంలో ఆలయ ఈఓ విజయరామరావు పాల్గొన్నారు.

అమ్మవారి సన్నిధిలో స్పెయిన్ దేశస్థులు...

సరస్వతిదేవి అమ్మవారిని శనివారం స్పెయిన్ దేశస్తులు దర్శించుకుని పూజలు చేశారు. అమ్మవారి సన్నిధిలో స్పెయిన్ దేశస్తులతో ఆలయ అర్చకులు ప్రత్యేక కుంకుమార్చన పూజలు జరిపించి మొక్కలు చెల్లించుకున్నారు. వీరికి ఆలయం తరపున అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ మండల ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా జరిగింది. గౌరవ అధ్యక్షులుగా సింగు రవి, అధ్యక్షులుగా సట్ల శంకర్, ప్రధాన కార్యదర్శిగా బోసు దినేష్, కోశాధికారిగా కోళ్ల రాజేశం, ఉపాధ్యక్షులుగా గంధం సుమన్, రాచమల్ల భాస్కర్, ప్రచార కార్యదర్శిగా తిరుకోవెల ప్రవీణ్, సహాయ కార్యదర్శిగా కైసర్ మోహినుద్దీన్, ముఖ్య సలహాదారులుగా మాలెపు రాజశేఖర్, గడబోయిన అశోక్ కుమార్, పాలిక్ శ్రీనివాస్, బద్దెనపల్లి గంగాధర్‌లుఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు నూతన కార్యవర్గాన్ని పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు.

సమ్మెను విజయవంతం చేద్దాం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న



నవతెలంగాణ-జైనథ్

జులై 6న జిల్లా కేంద్రంలో నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమ్మె సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. నాటి నుండి గ్రామపంచాయతీ కార్మికులు 11వ పీఆర్సీని వర్తింపజేయాలని అన్నారు. పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు నిర్వహణకు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి నిత్యం కృషి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మెమో నెంబర్ 48ని తీసుకువచ్చి పాఠశాలలను ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని, అదనపు పని భారాన్ని వేసింది. తప్ప వేతనాలను చెల్లించడంలో, ఇతర సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపలేదని అన్నారు. జీఓ నెంబర్ 51 తీసుకువచ్చి కార్మికుల పని భద్రతను దూరం చేసి మల్టీపర్పస్ వర్కర్స్‌గా మార్చివేసి పని భారాన్ని పెంచిందని అన్నారు. కార్మికులకు రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ఇస్తామని సీఎం హామీనిచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. వచ్చే వేతనాలు కుటుంబ పోషణకు సరిపోక గ్రామపంచాయతీ కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఇన్సూరెన్స్, సౌకర్యాలు కల్పించాలని ప్రమాద భీమా రూ.10 లక్షలు చెల్లించాలని అన్నారు. 60 సంవత్సరాలు నిండిన వారికి ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తూ వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. కార్మిక సంఘాలను కలుపుకొని జులై 6వ తేదీ నుండి గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలోకి వెళతారని తెలియజేశారు. ఈ లోపు రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపి గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారం కోసం చొరవ చూపాలని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న, గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఆడెల్లు, మండల కోశాధికారి తానేరావు, మండల ఉపాధ్యక్షులు దశరథ్, మండల నాయకులు హరిప్రసాద్, సిద్దార్థ్, సునీల్, చీటింగ్ రావు, పునాజీ, శివన్న, రాంజీ, ప్రశాంత్ పాల్గొన్నారు.

రిమ్స్‌లో రేడియాలజి ల్యాబ్ ప్రారంభం

- పెరిగిన రక్త పరీక్షల సంఖ్య
- వర్చువల్ ద్వారా ప్రారంభించిన మంత్రి హరీష్‌రావు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందిస్తూ వారి ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం విశేష ప్రాధాన్యతను ఇస్తోందని, అందుకు అనుగుణంగానే సర్కారు దవాఖానల్లో అత్యుత్తమ వైద్య సేవలు అందించేలా నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. పట్టణంలోని రిమ్స్‌లో ఏర్పాటు చేసిన రేడియాలజి ల్యాబ్‌ను శనివారం ఎమ్మెల్యే లాంచనంగా ప్రారంభించారు. తెలంగాణ డయాగ్నొస్టిక్స్ ద్వారా ఇప్పటికే 54 రకాల పరీక్షలను ఉచితంగా చేస్తుండగా.. పరీక్షల సంఖ్యను 134కు పెంచుతూ.. అందుకు అవసరమైన సదుపాయాలను, పరికరాలను అందుబాటులోకి తెచ్చారు. రూ.75 లక్షల వ్యయంతో అధునాతన పరికరాలు, రూ.45లక్షల వ్యయంతో భవన నిర్మాణ పనులను పూర్తి చేశారు. అంతకు ముందు రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి హరీశ్‌రావు వర్చువల్ విధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ల్యాబ్‌లను ప్రారంభించారు. వైద్యాధికారులకు విస్తృత సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే ల్యాబ్‌ను ప్రారంభించారు. అందుబాటులో ఉంచిన పరికరాలను పరిశీలించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్యేశంతో రాష్ట్ర ప్రభుత్వం వైద్యారోగ్య రంగానికి తగు ప్రాధాన్యతను ఇచ్చి నాణ్యమైన సేవలను అందుబాటులోకి తెస్తోందని అన్నారు. వైద్య పరీక్షలు చేయించుకునే స్తోమత లేకపోవడంతో చాలా మంది పరీక్షలు చేయడానికి వెనకాడుతున్నారని అన్నారు. వ్యాధి ముదిరిన తర్వాత వైద్యం అందించినా ఫలితం లేకుండా పోతోందని అన్నారు. ఇటువంటి ఇబ్బందులను పరిష్కరించాలన్న లక్ష్యంతో తెలంగాణ డయాగ్నొస్టిక్స్ ద్వారా 134 పరీక్షలను ఉచితంగా అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరీక్షల నిర్వహణపై ప్రతినెల సమీక్ష నిర్వహిస్తూ మెరుగైన సేవలు అందించేలా అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, సూపరింటెండెంట్ అశోక్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, నాయకులు మెట్టు ప్రహ్లాద్, సాజిదోద్దీన్, దుర్గం శేఖర్ పాల్గొన్నారు.

త్రీఫేజ్ కరెంటు కోసం ఆందోళన



నవతెలంగాణ-బేల

రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు కనీసం విద్యుత్ సరఫరా అందించలేకపోతోందని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రుపేష్‌రెడ్డి ఆరోపించారు. శనివారం మండలంలో 24 గంటల త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేపట్టాలని డిమాండ్ చేస్తూ రైతులతో కలిసి ఆందోళనకు దిగారు. ఇందులో భాగంగానే మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై రైతులతో కలిసి రాస్తారోకో చేశారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా సామ రుపేష్‌రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ఆరంభమైనప్పటికీ ప్రస్తుతం కేవలం 14 గంటలు మాత్రమే కరెంట్ సరఫరా చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరం మాదిరిగానే 24 గంటల త్రిఫేస్ కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సరఫరా చేసే కరెంటు సైతం గృహ అవసరాలకు, వ్యవసాయానికి ఒకేసారి ఇవ్వడంతో లోఓల్టేజీ సమస్య నెలకొని విద్యుత్ మోటర్లు, ఫీజులు కాలిపోయే ప్రమాదం ఉంటుందని తెలిపారు. అన్నం పెట్టే అన్నదాతకు 24 గంటల త్రీఫేస్ కరెంటు అందించాలని పేర్కొన్నారు. రైతులు పండించిన పంట పండకపోతే అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికైనా రైతులకు 24 గంటలు త్రీఫేస్ కరెంటు ఇవ్వాలని, ఇవ్వకపోతే ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి విద్యుత్ శాఖ కార్యాలయాన్ని రైతులతో కలిసి ముట్టడిస్తామని అన్నారు. అనంతరం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ వినోద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాందాస్ నాక్లే, బేల మార్కెట్ మాజీ చైర్మెన్ వామన్ వాంఖడే ఘనశ్యాం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు విఠల్, అధ్యక్షుడు ఎండీ అఖిల్, మాజీ సర్పంచ్ రూప్‌రావు, మడావి చంద్రకాంత్, కన్య రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడే సంతోష్, బోయర్ శంకర్, సీతారాం, విపిన్ రాక్రే, బోక్రే శంకర్, విజయ్ పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీలో పరిశోధన ప్రాజెక్ట్‌పై అవగాహన



నవతెలంగాణ-బాసర

ఆర్జీయూకేటీ యూనివర్సిటీలోని పరిపాలన భవనంలో శనివారం కాన్ఫరెన్స్ హాలులో పరిశోధన ప్రాజెక్టు అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ వెంకటరమణ మాట్లాడుతూ పరిశోధనలు, ప్రాజెక్టులు రాయాల్సి వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన పద్ధతుల గూర్చి వివరించారు. యూనివర్సిటీలోని అధ్యాపకులు నూతనంగా పీహెచ్డీలో చేరిన వారికి ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నూతన ప్రాజెక్టులు ప్రారంభించేటప్పుడు ఎటువంటి సందేహాలు తలెత్తుతాయి. వాటిని నివృత్తి ఎలా చేసుకోవాలి. సంబంధిత నిధులు ఎంత కేటాయించాలి తదితర అంశాలపై పరిశోధకంగా విద్యార్థులకు, అధ్యాపకులకు వీసీ వివరించారు. అనంతరం భాను ప్రసాద్ మాట్లాడుతూ ఏదైనా ఉన్నత విద్యను పొందాలంటే, ప్రాజెక్ట్‌లో భాగంగా పరిశోధనా పత్రాన్ని రాయాల్సి ఉంటుందని అన్నారు. పరిశోధన రాయడానికి ఒక నిర్దిష్ట ఆకృతి ఉండాలని, పరిశోధనా పద్ధతి డేటాను సేకరించడానికి విశ్లేషించడానికి పరిశోధకుడు ఉపయోగించాల్సిన పరిశోధన సాధనాలు, విభాగం అకడమిక్ ప్రోగ్రామ్ బడ్జెట్ ఇతర పరిమితులకు పరిశోధన ఎలా సరిపోతుందో వివరించారు. కార్యక్రమంలో డీన్ చంద్రశేఖర్, అసోసియేట్ డీన్ పావని, సీఓఈ వినోద్, రీసెర్చ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ కాశన్న, సుజాత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మురికి కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా అవసరమైన పూర్తి చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ స్పష్టం చేశారు. జిల్లాకేంద్రంలోని అబ్దుల్లా చౌక్‌లో ప్రధాన మురికి కాలువలో నిల్వ అయిన వ్యర్థాలను శనివారం జేసీబీ సహాయంతో పారిశుధ్య సిబ్బంది తొలగించారు. ప్లాస్టిక్, ఇతరత్రా వ్యర్థాల కారణంగా నీరు ఆగిపోగా విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మెన్ సత్వరమే స్పందించి ముమ్మరంగా పనులు చేయించారు. వైస్ చైర్మెన్ జహీర్ రంజానితో కలిసి పనులను పర్యవేక్షించిన ఆయన. సిబ్బందికి పలు సూచనలు చేశారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నామని ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ తెలిపారు. పెద్దనాల నిర్మాణాన్ని పనులను పూర్తి దశకు చేరుకోగా అక్కడ పనులను పరిశీలించారు. రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులను నియంత్రించడానికి గానూ పూర్తి చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఎక్కడ సమస్యలు ఉన్నా స్థానికులు తమను సంప్రదించాలని అన్నారు. వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు సైతం పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైస్ చైర్మెన్ జహిర్ రంజాని, వార్డు కౌన్సిలర్ మోబిన్, భాషా, అజీజ్ పాల్గొన్నారు.

సహకార బ్యాంకుల్లో రెండంచెల విధానాన్ని ప్రవేశపెట్టాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సహకార బ్యాంకుల్లో రెండంచెల విధానాన్ని ప్రవేశపెట్టాలని తెలంగాణ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్‌రెడ్డి డిమాండ్ చేశారు. సహకార బ్యాంక్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని డీసీసీబీ బ్యాంక్ ఎదుట భోజన విరామ సమయంలో ఉద్యోగులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార బ్యాంకులలో ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని అన్నారు. జులై 1ని అఖిలభారత డిమాండ్స్ డే గా నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు ఇమ్రాన్, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

విద్యార్థులకు సికిల్ సెల్, అనీమియా వైద్య పరీక్షలు



నవతెలంగాణ-తాంసి

జాతీయ సికిల్ సెల్, అనీమియా నిర్మూలన కార్యక్రమంలో బాగంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భీంపూర్ పరిధిలోని అందర్‌బంద్ గిరిజన ఆశ్రమ పాఠశాలలోని 64 పిల్లలకు సికిల్‌సెల్, అనిమియా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని మండల వైద్యాధికారి డాక్టర్ నిఖిల్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మూడు టీంలను ఈ పరీక్షల కోసం ఏర్పాటు చేశామని అన్నారు. తర్వాత ప్రతి సోమ, మంగళ, గురు, శుక్రవారం రోజుల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు ప్రజా ప్రతినిధులు, ప్రజలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు సహాయ సహకారాలు అందించారని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్, హెచ్ఈఓ లింగంపల్లి జ్ఞానేశ్వర్, పర్యవేక్షకులు లూసి, గంగాధర్, ఎంఎల్‌హెచ్‌పీలు జి.సంధ్యారాణి, వివేక్, ఆరోగ్య కార్యకర్తలు విజయలక్ష్మి, జానాబాయి, లచ్చుబాయి, నఫీజ, విష్ణుకుమార్, ఉపాధ్యాయులు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

వికలాంగుల వాయిస్ పత్రిక తేవడం అభినందనీయం



నవతెలంగాణ-నిర్మల్

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో వికలాంగుల కోసం ప్రత్యేకంగా వికలాంగుల వాయిస్ మాస పత్రిక తేవడం అభినందనీయమని జిల్లా డీడబ్ల్యూఓ విజయలక్ష్మి అన్నారు. తమ కార్యాలయంలో వికలాంగుల వాయిస్ మాస పత్రికను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ పత్రిక ద్వారా వికలాంగులు మరింత చైతన్యవంతం కావాలని కోరారు. వికలాంగుల చట్టాలు సంక్షేమ పథకాలను వికలాంగులలోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు పత్రిక దోహదపడుతుందని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. వాటన్నింటిని పత్రిక ద్వారా వికలాంగులకు తీసుకెళ్లాలని అన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎండీ ఫసియోద్దీన్ మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పత్రిక ద్వారా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ జీఓలు, సర్క్యులర్స్ వికలాంగుల చట్టాలను పత్రికలో నిత్యం ముద్రిస్తున్నామని అన్నారు. వాటిని చదివి వికలాంగులు మరింత చైతన్యవంతం కావాలని అన్నారు. వికలాంగుల సమస్యలపై పోరాడుతూనే, మరోవైపు వారిని చైతన్యవంతం చేసేందుకు సంఘం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు తొడసం శంభు, జిల్లా నాయకులు లక్ష్మి, నాగరాజు, పోశెట్టి, మల్లయ్య, కమల, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గురువాపూర్‌లో రోడ్డు పనులు ప్రారంభం

కాసిపేట : మండలంలోని ముత్యంపల్లి గ్రామ పంచాయతీలోని గురువాపూర్‌లో జడ్పీ నిధుల నుంచి రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులను జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, వైస్ ఎంపీపీ విక్రంరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎటువంటి అభివృద్ధి లేదని, తెలంగాణ వచ్చాక తెలంగాణ ప్రభుత్వంలో రహదార్లు పూర్తి చేసుకొని అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం అందుబాటులో తీసుకొచ్చామని తెలిపారు. ప్రస్తుతం రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉన్నాయని, గ్రామీణ ప్రాంతాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడె బాదు, ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, మద్దివేని వేణు, అగ్గి సత్తయ్య అక్కెపల్లి బుగ్గరాజు, లంక లక్ష్మణ్ పాల్గొన్నారు.



అనుదినం జనపక్షం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
3
ఆదివారం 02 జులై 2023

పోడు భూములకు పట్టాలిచ్చినందుకు సంతోషం

నవతెలంగాణ - వాంకిడి

ఆసిఫాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పోడు రైతులకు పట్టాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని సవాతి గ్రామ సర్పంచ్ కొర్కట దేవ్‌రావు అన్నారు. ఇన్నేండ్లుగా ఏ ప్రభుత్వం చేయని పనిని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. పోడు పట్టాల కోసం ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న గిరిజనుల కల నెరవేరడంతో అందరూ ఆనందంగా ఉన్నారని పేర్కొన్నారు. పోడు పట్టాదారులకు కూడా రైతుబంధు అందిస్తామని, త్రీఫేజ్ కరెంటు కూడా ఇస్తామని సీఎం చెప్పడం గిరిజనులకు ఎంతో మేలు చేకూరుస్తుందని తెలిపారు. ప్రతి గిరిజనుడు ముఖ్యమంత్రికి రుణపడి ఉంటారన్నారు. ముఖ్యంగా మహిళల పేరుతో పోడు భూములకు పట్టాలివ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.



మతతత్వ బీజేపీని తరిమికొట్టాలి

- సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడు అజీజ్ పాషా

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కర్నాటకలో కూటమిపాలై రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మతాన్ని అడ్డం పెట్టుకొని అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తున్న బిజెపిని తరిమికొట్టాలని సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు అజీజ్ పాషా అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్టీయు భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన తొమ్మిది సంవత్సరాలలో బిజెపి పేద మధ్యతరగతి వర్గాలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. ఉమ్మడి పౌర స్మృతి కోడ్ తీసుకువచ్చి మత చాంధస వాదుల మెప్పు పొందే ప్రయత్నం చేస్తుందన్నారు. ఉమ్మడి పౌర స్మృతి కోడ్ తీసుకురావడానికి ముందుగా ప్రజల్లో చైతన్యం పెంచాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా కనీస చర్యలు తీసుకోవడం లేదన్నారు. దీంతో మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. పేదవాడికి వంద రోజులు పని కల్పించే చట్టాన్ని 44 రోజులకు కుదించారన్నారు. కార్పొరేట్ పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ పరుస్తూ ఆహారభద్రత, ఫెర్టిలైజర్ లాంటి వాటి సబ్సిడీలపై



కోతలు విధించారన్నారు. 602 స్థానంలో ఉన్న ఆదాని రెండో స్థానంలోకి వచ్చాడన్నారు. ప్రజలు ఇప్పటికైనా బిజెపి తిరిగి అధికారంలోకి రాకుండా ఒక్కతాటిపైకి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి బద్రి సత్యనారాయణ, మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడగు లక్ష్మణ్, ఏఐటియుసి మంచిర్యాల జిల్లా కార్యదర్శి మేకల దాసు, ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి భోగే ఉపేందర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఒండ్రె గోపీనాథ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి, నాయకుడు ఆత్రం సీతారాం పాల్గొన్నారు.

బీసీ జనగణన వెంటనే చేపట్టాలి

- బీసీ ఐక్యవేదిక సమావేశంలో వక్తల పిలుపు



నవతెలంగాణ-హాజీపూర్

మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీ జనాభా లెక్కలు సేకరించాలని వివిధ బీసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బీసీ జనగణన అంశంపై బీసీ ఐక్యవేదిక అధ్వర్యంలో శనివారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. దేశ జనాభాలో మెజారిటీ వర్గంగా ఉన్న బీసీల జనాభా లెక్కలు తేలితేనే రిజర్వేషన్లు, ఇతర సంక్షేమ ఫలాలు సరిగ్గా అందుతాయని పేర్కొన్నారు. విదేశీ పరిపాలనలో 1931లో చివరిసారి బీసీల లెక్కలు తీయగా స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా ప్రభుత్వాలు బీసీల లెక్కల గురించి పట్టించుకోకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పార్లమెంటు సాక్షిగా బీసీ జన గణన చేపడతామని హామీనిచ్చి అగ్రవర్ణాల ఒత్తిళ్లకు తలొగ్గి బీసీలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. బీహార్‌లోని నితీష్‌కుమార్ ప్రభుత్వం బీసీ జనగణన చేపడితే అగ్రవర్ణ దురహంకారులు కోర్టుకెక్కి నిలుపుదల చేయించారని తెలిపారు. బీసీ జనగణన కేంద్రమే చేపట్టాలని సుప్రీంకోర్టు సైతం తేల్చి చెప్పిందని వారు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీ జనగణన చేపట్టేలా దేశవ్యాప్తంగా ఉన్న బీసీలు ఉద్యమిస్తున్నారని, జిల్లాలోనూ బీసీ వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించి బీసీ జనగణనను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని వివిధ బీసీ సంఘాల మధ్య ఐక్యతను సాధించే దిశలో వచ్చే శనివారం మంచిర్యాలలో ఐక్య బీసీ సదస్సును నిర్వహించనున్నామని తెలిపారు. జిల్లాలోని వివిధ బీసీ సంఘాలు ఐక్య పోరాటానికి సన్నద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, సీనియర్ బీసీ నాయకులు కనుకుంట్ల మల్లయ్య, గాండ్ల తిలకేశ్వర సంఘం జిల్లా అధ్యక్షులు బుద్ధి చంద్రమౌళి, సీనియర్ న్యాయవాది కర్రె లచ్చన్న, మేరు సంఘం జిల్లా నాయకులు మాడిచెట్టి సత్యనారాయణ, రామగిరి రాజబాబు, సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు నీరటి రాజన్న, బీసీ నాయకులు బోనగిరి రాజారెడ్డి, గుంటుక సోమన్న, శ్రీపతి రాములు, బుద్దె ప్రభాకర్, మొగిలి తిరుపతి పాల్గొన్నారు.

బాల్క సుమన్‌ను నియోజకవర్గం నుంచి పంపడమే లక్ష్యం

- జీఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రాజారమేష్

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో ఓడించి పంపడమే తన లక్ష్యమని జీఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాజా రమేష్ అన్నారు. శనివారం పద్మావతి కాలనీలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదివారం ఖమ్మంలో జరగబోయే కాంగ్రెస్ బహిరంగ సభలో పొంగులేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. సింగరేణిలో డాక్టర్ వృత్తిలో 19 సంవత్సరాలుగా సేవలందించి ఇంకా 15 సంవత్సరాలు సర్వీసు ఉన్నా సింగరేణి ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఉద్యోగరీత్యా తన అక్క జ్ఞాపకాలతో జీఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తున్న తనను కొంతమంది రాజకీయ లబ్ధి కోసం బదిలీ చేశారన్నారు. కొన్ని సంఘాలు, నాయకులు తన బదిలీని ఆపాలని ఆందోళన కూడా చేశారని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ ప్రజల ఆత్మగోస, అవమానాలు చూశానని, తానూ బాధితుడినేనని తెలిపారు. ఎదురు తిరిగితే బదిలీ చేయడం లేదా ఇబ్బందులకు గురి చేసే వారని ఆరోపించారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా సింగరేణి ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజలు సంతోషంగా ఉండాలని



కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నట్లు తెలిపారు. చెన్నూరు గడ్డపై కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. త్వరలో చెన్నూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర నాయకుల సమక్షంలో భారీ చేరికలు కూడా ఉంటాయని తెలిపారు. బాల్క సుమన్‌ను చెన్నూరు నియోజకవర్గం నుండి పంపే వరకు విశ్రమించబోనని తెలిపారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఓడ్నల శ్రీనివాస్, మందమర్రి పట్టణ అధ్యక్షుడు కడారి జీవన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపతి రాజయ్య, మాజీ వార్డ్ మెంబర్ సురేష్ పాల్గొన్నారు.

యథేచ్ఛగా మొరం దందా



రామకృష్ణాపూర్ : పట్టణంలోని ఆర్‌కె-1 మున్సిపాలిటీ చెత్త డంపింగ్ యార్డు ప్రాంత సమీపంలోని శ్మశానవాటిక ప్రాంతంలో అక్రమార్కులు అక్రమంగా మొరం మట్టిని తరలిస్తున్నారు. మొరం తరలింపు విషయంలో అనుమతులు ఉన్నాయా అని ట్రాక్టర్ యజమానిని ప్రశ్నించగా ఓ కౌన్సిలర్ అండదండలతోనే చేస్తున్నామని బహిరంగంగానే చెప్పడం గమనార్హం. ఈ దందా 35 సంవత్సరాలుగా చేస్తున్నానని, ఎవరిని అనుమతి అడగాలని ఎదురు ప్రశ్నించాడు. లేదంటే నువ్వే ఎవరైన అధికారితో మాట్లాడి అనుమతులు ఇప్పించాలని హేళనగా మాట్లాడారు. ఒక పక్క తెలంగాణ ప్రభుత్వం అడవులను రక్షించాలి, మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంచాలని చెబుతుంటే మరో పక్క సింగరేణి, ఫారెస్ట్‌కు సంబంధించిన భూముల్లో ఎదుగుతున్న చెట్లను నరికి మొరం మట్టి కోసం బొందల గడ్డలుగా మారుస్తున్నారు. అక్రమార్కులు లక్షల్లో డబ్బులు దండుకుంటున్నారు. ఈ వ్యవహారం చూస్తే ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకులు, ట్రాక్టర్ యాజమానులు కలిసి వ్యవహారం నడిపిస్తున్నారని ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ, మున్సిపల్, సింగరేణి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్ష



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లో శనివారం నిర్వహించిన గ్రూప్-4 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. కాగజ్‌నగర్‌లో 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 9-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు ప్రథమ పరీక్ష నిర్వహించగా, మధ్యాహ్నం 02-30 నుండి సాయంత్రం 05-30 వరకు ద్వితీయ పరీక్ష నిర్వహించారు. నిబంధనల ప్రకారం పరీక్షా సమయానికి 15 నిమిషాల ముందే గేట్లను మూసివేసినా, కొన్ని పరీక్షా కేంద్రాల వద్ద నిర్ణీత సమయానికి ఒకట్రెండు నిమిషాలు ఆలస్యంగా అభ్యర్థులు వచ్చినా వారిని కేంద్రాలలోనికి అనుమతించారు.

కాలనీవాసుల ఔదార్యం

స్థానిక బాలాజీనగర్‌లోని కేరళ ఉన్నత పాఠశాలలో పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు కాలనీవాసులు మధ్యాహ్న భోజనం అందించారు. ఈ పాఠశాలలో 288 మంది అభ్యర్థులు పరీక్ష రాయగా వీరందరికి కాలనీవాసులు మధ్యాహ్నం ప్రత్యేకంగా వంట చేసి భోజనం వడ్డించారు. ఈ కాలనీవాసులకు అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు.

సహకార సంఘాల బలోపేతమే లక్ష్యం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సహకార సంఘాల బలోపేతం చేయడం లక్ష్యమని పిఎసిఎస్ చైర్మన్ అలీ బిన్ అహ్మద్ అన్నారు. అంతర్జాతీయ సహకార సంఘ 101వ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయ ఆవరణలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎప్పటికప్పుడు ఏర్పడే అవసరాలను తీర్చడం కాకుండా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే తమ లక్ష్యమన్నారు. దీనికోసం సహకార సంఘాల వనరులను పెంచడంతోపాటు బలోపేతం చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రుకుం ప్రహ్లాద్, డైరెక్టర్లు రాంపెల్లి విజయలక్ష్మి, దుర్గం దావు, మెరుగు శంకర్, జైనేని దేవన్న, గోవిందపూర్ సర్పంచ్ కాళ్లే బాబురావు, రైతులు చిన్న గొల్ల, రాజన్న, సీఈవో వెంకటరమణ, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియాలో 104 శాతం ఉత్పత్తి



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలో జూన్ నెలలో 104 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్టు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి తెలిపారు. శనివారం జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జూన్ నెలలో నిర్దేశించిన 4లక్షల97,500 టన్నుల ఉత్పత్తికి గాను 5,17,819 టన్నులు సాధించి 104 శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఉపరితల గనులలో ఓబి తీయడానికి రెండు కంపెనీలకు ఇచ్చిన కాంట్రాక్ట్ కాలపరిమితి ముగుస్తుందని, మూడు కొత్త కంపెనీలు కూడా రావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. స్వచ్ఛత పక్వాడ పదో విడత విజయవంతంగా కొనసాగిందని పేర్కొన్నారు. ఉద్యోగులు రక్షణ సూత్రాలు పాటించాలని, రక్షణ అనేది గనులపైనే కాకుండా ఇంటి నుండి వచ్చేటప్పుడు కూడా హెల్మెట్ ధరించి మళ్లీ ఇంటికి వెళ్లే వరకు రక్షణ నియమాలు పాటించాలని కోరారు. జులై 5న సాలిడ్ వేస్టేజ్ మేనేజ్మెంట్ ప్లాన్ పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా తడి, పొడి చెత్తను వేరు చేసి, వేస్టేజ్‌ని రీసైక్లింగ్ చేస్తే పర్యావరణం కలుషితం కాకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎంలు అరవిందరావు, శివరావు, చిరంజీవులు, సీనియర్ పిఓ కాంతారావు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం



నవతెలంగాణ-నస్పూర్

సుదీర్ఘకాలంగా సింగరేణిలో కీలక బాధ్యతలు పోషించి ఆర్కే-5(బి) సెక్షన్ అసిస్టెంట్ మేనేజర్ రామచందర్, హెడ్ ఓవర్ మెన్ రమేష్ రాజు పదవి విరమణ పొందిన సందర్భంగా ఆర్కే 5,6 గ్రూపులో ఏజెంట్ ఏవి రెడ్డి, గని మేనేజర్ అబ్దుల్ ఖాదీర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనిలో చేసిన సేవలను కొనియాడారు. బీసీఫ్‌లుగా సంస్థలో విధుల్లో చేరి ఉన్నత హోదాకు చేరుకొని క్రియాశీలక బాధ్యతలు నిర్వహించిన వీరిని కొత్త ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఉద్యోగ విరమణ పొందుతున్న వారి రిటైర్మెంట్ జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులను ఆర్కే 5ఉద్యోగులు, అధికారులు, యూనియన్‌ల ప్రతినిధులు, కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి శివయ్య, సంక్షేమ అధికారి రణదీప్, అసిస్టెంట్ మేనేజర్ రాందాస్, ఫిట్ ఇంజనీర్ రాధాకృష్ణ, ఇంజనీర్ సందీప్, అండర్ మేనేజర్‌లు వినయ్‌రెడ్డి, ఎల్లయ్య, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ , హెడ్ ఓవర్మెన్ మల్లారెడ్డి, మైనింగ్ స్టాఫ్, ఆఫీస్ స్టాఫ్, సూపర్‌వైజర్‌లు, ఫిట్ సెక్రెటరీలు మహేందర్‌రెడ్డి, సత్యనారయణ, యూనియన్ల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేష్ డిమాండ్ చేశారు. మహాజనసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ఏడో నెంబర్ వార్డు మారుతీనగర్‌లో గడప గడపకు బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. పోడు వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి నేడు కేవలం కొంతమంది గిరిజనులకు పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాచర్ల శ్రీనివాస్, ముత్తు అశోక్, చేరాల శ్రీనివాస్, చిప్ప మౌనిక, రమేష్ పాల్గొన్నారు.

6నుండి గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్



నవతెలంగాణ - రెబ్బెన

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసీ పిలుపు మేరకు జూలై 6 నుండి జరిగే నిరవధిక సమ్మెలో కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్, డీఆర్ఎస్‌కేవీ జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్, సీఐటీయూ నాయకులు రమేష్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులతో జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 50 వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ శ్రమదోపిడికి గురవుతున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీని అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పీఆర్‌సీ 30 శాతం పెంచాలని, పీఆర్‌సీ మినీమం బేస్ ప్రకారం రూ.19 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం స్లీపర్లకు రూ.15600, పంపు ఎలక్ట్రీషన్లకు, ఆపరేటర్లకు, డ్రైవర్లకు, కారోబార్‌లకు, బిల్ కలెక్టర్‌లకు రూ.19500 వేతనం, అదేవిధంగా కారోబార్, బిల్ కలెక్టర్‌ను సహాయ కార్యదర్శిగా నియమించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51ని సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీలన్నీ యదావిధిగా కొనసాగించాలని కోరారు. విధి నిర్వహణలో మరణించి పంచాయతీ కార్మికుడికి రూ.10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వమే ఇవ్వాలని, దీనిని పోస్టాఫీసు బీమా పథకం ద్వారా అమలుచేయాలని డిమాండ్ చేశారు. మరణించిన కార్మిక కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్మికుడికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం, ప్రమాద బీమా, గ్రాడ్యూటీ, గుర్తింపు కార్డు ఇవ్వాలని, దహన సంస్కరణలకు రూ.30 వేల ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. 8 గంటల పనిదినాన్ని అమలుచేయాలని, సెలవులు, వారాంతపు సెలవులు, పండుగ సెలవులు, జాతీయ ఆర్జిత సెలవులను అమలుచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్మికులపై వేధింపులు, అక్రమ తొలగింపులు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. జూలై 6వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా జరిగే సమ్మెలో జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్మికులు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి దుర్గం వెంకటేశ్, నాయకులు శంకర్, దేవాజీ, లాలుసింగ్, కిషన్, లక్ష్మీ పాల్గొన్నారు.

రేడియాలజీ హబ్‌తో మరిన్ని సేవలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన రేడియాలజీ ల్యాబ్ ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.33లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన రేడియాలజీ హబ్‌ను జిల్లా వైద్యాధికారి రామకృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఆవిర్భావం తర్వాత ఇప్పటికే అనేక రకాల సేవలు జిల్లా కేంద్రంలో అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రస్తుతం రేడియాలజీ ల్యాబ్ ఏర్పాటుతో మరిన్ని పరీక్షలు అందుబాటులోకి వచ్చినట్లయిందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో మెడికల్ కళాశాల అందుబాటులోకి వస్తుందని, దీంతో పేదలకు మరిన్ని సేవలు అందుతాయన్నారు. అనంతరం హరీష్‌రావు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగేశ్వరరావు, ఎంపిపి మల్లికార్జున్, ఆస్పత్రి సూపరింటెండెంట్ స్వామి, సర్పంచులు భీమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'చదువంటే భయం వద్దు' పాట సీడీ ఆవిష్కరణ



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియా కళాకారులు రూపొందించిన చదువంటే భయం వద్దని సామాజిక పాట సిడిని శనివారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న కళాకారులు వివిధ లఘు చిత్రాలను, సామాజిక పాటలను రూపొందించిన సంతోషకరమైన విషయమని తెలిపారు. చిన్న వయసులోనే చాలా మంచి సామాజిక పాటను రచించినందుకు ఆర్ఎస్ క్రియేషన్స్ కార్తిక్‌ను జీఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(ప)లు అరవిందరావు, రాజేశ్వర్, ఆర్కే 5,6 గనుల గ్రూప్ ఏజెంట్ ఏవీరెడ్డి, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ హనుమాన్‌గౌడ్, సీనియర్ పిఓ కాంతారావు, సీనియర్ ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, కళాకారులు గజ్జల్లి రాయలింగు, సాజిద్, కార్తిక్, శారదా, రాజు పాల్గొన్నారు.

మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ కార్యక్రమం

వాంకిడి : మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ కార్యక్రమాన్ని మండలంలోని బీజేపీ నాయకులు శనివారం ఇందాని, కిర్డీ గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ చేపట్టారు. బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను, పథకాలను వివరిస్తూ గ్రామాల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్నాకె విజయ్‌కుమార్, హైదరాబాద్‌కు చెందిన ప్రత్యేకాధికారి సురేష్‌సింగ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సుచిత్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సఖీ కేంద్రాల ఇన్‌చార్జిలు, గ్రామ పటేళ్లు పాల్గొన్నారు.

బాసర వద్ద ఉధృతంగా గోదావరి

నవతెలంగాణ-బాసర

వర్షాకాలం ప్రారంభానికి ముందే బాసర వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. శనివారం ఎగువన మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో గోదావరి నది పరవళ్లు తొక్కుతూ నది ప్రవహిస్తుంది. సుమారు ఒక టీఎంసీ నీరు గోదావరిలోకి వచ్చి చేరుతుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలలుగా వేసవికాలంలో నదిలో నీరు లేక పోవడంతో గోదావరి నది బోసిపోయింది. సరస్వతి దేవి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు పుణ్యస్నానాలకు ఇబ్బందులు తొలగిపోయాయి. ముందస్తుగా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. గోదావరి నది ఆందోళన తిలకించేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు.

పల్లెపల్లెకు రేఖక్క కార్యక్రమం

నవతెలంగాణ-కడెం

ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ చేపట్టిన పల్లెపల్లెకు రేఖక్క కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కల్లేడ గ్రామ పరిధిలోని దోస్తనగర్ గ్రామాలలో ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో అధికారులతో పర్యటించి వారి సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే ప్రజల సమస్యలను పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు జీవన్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మెన్ కానూరు సతీష్, నిర్మల్ జిల్లా జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండి రఫీక్, మండలంలోని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులను సత్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా మార్చడంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రిమ్స్‌లో విధులు నిర్వహిస్తున్న పలువురు వైద్యులను శనివారం ఆయన ఘనంగా సత్కరించారు. వైద్యులను శాలువా, పుష్పగుచ్ఛలతో సత్కరించి వారు అందిస్తున్న సేవల పట్ల ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో వైద్యం అందిస్తూ వారిని వ్యాధుల బారి నుండి కాపాడుతున్న వైద్యుల సేవలు ప్రశంసనీయమని అన్నారు. రోగులకు భరోసా కల్పిస్తూ వైద్య చికిత్సలు అందిస్తున్నారని పేర్కొన్నారు. కరోనా సమయంలోనూ వైద్యులు అందించిన సేవలు మరవలేనివని పేర్కొన్నారు.

సాయిచంద్ మరణం కళా రంగానికి తీరని లోటు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ సాయిచంద్ మరణం కళా రంగానికి తీరని లోటని ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ సాంస్కృతి కళాకారుడు గుంజల రమేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఎదుట సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సాయిచంద్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఒక గొప్ప కళాకారున్ని కోల్పోయామని అన్నారు.

ఏబీవీపీ ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్‌గా అక్షయ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జిల్లా కన్వీనర్‌గా ఆదిలాబాద్ పట్టణం టైలర్స్ కాలనీకి చెందిన కడ్సే అక్షయ్‌ను రాష్ట్ర ప్రాంత అధ్యక్షుడు జానారెడ్డి నియమించారు. పాలమూరులో ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు ఏబీవీపీ ప్రాంత అభ్యాస వర్గ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షయ్‌ను జిల్లా కన్వీనర్‌గా నియమించారు. ఈ సందర్భంగా కడ్సే అక్షయ్ మాట్లాడుతూ విద్యా రంగ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో నియమించిన ఏబీవీపీ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

నవతెలంగాణ-లక్ష్మణచాంద

గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ ఖానాపూర్ నియోజకవర్గ విస్తారాక్ వెంకట్ బైరామోని అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ శక్తి కేంద్ర మండల అధ్యక్షులు పొలాస గోవర్ధన్ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, బూత్ కమిటీలను నియమించారు. మండల అధ్యకుడు పొలాస గోవర్ధన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీజేపీ జెండా నిర్మల్ నియోజక వర్గంలో ఎగురవేయాలని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. కేంద్ర పథకాలను ఇంటింటికి చేరే విధంగా ప్రతి రోజు బూత్ స్థాయిలో పని చేయాలని మండల ఉపాధ్యక్షులు గుడ్ల రంజిత్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, రాజేశ్వర్, దశగౌడ్, పోతన్న, ప్రశాంత్, సుమన్, రవి, గంగాధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్ష

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా గ్రూప్-4 పరీక్షలు శనివారం ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. పరీక్షలు సజావుగా జరిగేలా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంది. అంతకు ముందురోజే జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధితశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి గ్రూప్-4 పరీక్షల నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. జిల్లావ్యాప్తంగా 54 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా 17 వేల 771 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు, తాగునీరు ఏర్పాటు చేయడంతో పాటు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. సెంటర్ల వద్ద పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. ఉట్నూర్, ఇచ్చోడ, బోథ్ కేంద్రాల అభ్యర్థులకు ఉదయం ఆర్టీసీ ద్వారా ప్రత్యేక బస్‌లను సైతం నడిపారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పేపర్-1, మధ్యాహ్నం 2:30 నుంచి 5.00 గంటల వరకు పేపర్-2 నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. చుట్టుపక్కల జిరాక్స్ సెంటర్లను మూసి వేశారు. ఉదయం నిర్వహించిన పరీక్షకు 17,771 అభ్యర్థులకు గాను, 15,494 హాజరుకగా, 2, 277 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన పేపర్-2 పరీక్షలో 17,771 అభ్యర్థులకు గాను, 15,377 మంది హాజరు కాగా, 2, 394 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు.

ఆలస్యంగా వచ్చారు.. వెనుదిరిగారు..

జిల్లా వ్యాప్తంగా పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు 8 గంటల నుండి చేరుకున్నారు. దూరపు ప్రాంతాల వారు. ముందుగానే వచ్చారు. 9.45 నిమిషాల వరకు లోపలికి అనుమతించారు. అటు 15 నిమిషాల నిబంధన అమలులో ఉండటంతో ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను అనుమతించలేదు. ముందుగానే కేంద్రాలకు చేరుకున్న అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించి లోపలకి పంపారు. పట్టణంలోని విద్యార్థి డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రం వద్ద 9.47 నిమిషాలకు శాంతినగర్‌కు చెందిన అభ్యర్థి ఆలస్యంగా రావడంతో అనుమతికి పోలీసులు నిరాకరించారు. మరి కొద్ది నిమిషాల పాటు బండల్‌నాగపూర్‌కు చెందిన అభ్యర్థి రైల్వే గేటు పడటంతో ఆలస్యంగా వచ్చాడు. అలాగే మరొక అభ్యర్థిని 15 నిమిషాల పాటు ఆలస్యంగా వచ్చింది. ఇతర పరీక్ష కేంద్రాల్లో కూడా పలువురు అభ్యర్థులు ఆలస్యంగా వచ్చారు. పోలీసులను అధికారులను కాసేపు వేడుకున్నప్పటికి అనుమతించలేదు. చేసేదేమీ లేక వెనుతిరిగారు.

బోథ్ : మండల కేంద్రంలోని సెయింట్ థామస్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాదాపు 2160 మంది విద్యార్థులు గ్రూప్-4 పరీక్షలకు హాజరయ్యారు. జూనియర్ కళాశాల వద్ద కరోనా జాతి రత్నాల సొసైటీ ఆధ్వర్యంలో, మోడల్ పాఠశాల వద్ద విశ్వహిందూ పరిషత్, వాగ్దేవి కళాశాల వద్ద సామాజిక సేవకుడు ఇర్షద్ అలీ అభ్యర్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఆయా సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ఖానాపూర్ రూరల్ : నియోజవర్గ కేంద్రంలో గ్రూప్-4 పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. పట్టణంలోని ఆరు విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసిన గ్రూప్-4 పోటీ పరీక్షకు 1632 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 288 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని అధికారులు వెల్లడించారు. కలెక్టర్ వరుణ్‌రెడ్డితో పాటు డీఆర్డీఓ విజయలక్ష్మి పరీక్ష కేంద్రాలను వేరువేరుగా పరిశీలించారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద సంబంధిత శాఖ అధికారులు ఎలాంటి సదుపాయాలు కల్పించకపోవడంతో అభ్యర్థులతో పాటు వారి వెంట వచ్చిన సహాయకులు కూడా ఇబ్బంది పడ్డారు. కొందరు చిన్నారులను పట్టుకొని నిలువ నీడ లేక ఇబ్బందులు పడ్డారు. పరీక్ష కేంద్రాల వద్ద కనీసం తాగునీటి సౌకర్యం, వాహనాల పార్కింగ్ లేకపోవడంతో పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే స్థానిక బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు భూక్యా జాన్సన్ నాయక్ అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా తాగునీటి సౌకర్యాన్ని సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు. కాగా గ్రూప్-4 పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ అమలు చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీసీలకు అన్ని రంగాల్లో 52 శాతం రిజర్వేషన్ అమలు చేసే దాకా పోరాటాలు కొనసాగిస్తామని బీసీ రిజర్వేషన్ పోరాట సమితి ఉత్తర తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి పల్లె ప్రశాంత్‌గౌడ్ అన్నారు. శనివారం బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్‌ల అధ్యక్షతన బీసీ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు బీసీ రిజర్వేషన్లపై తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. అదేవిధంగా ఈ ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని సంఘాల నాయకులు ప్రకటించారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్ పోరాట సమితి ఉత్తర తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి పల్లె ప్రశాంత్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో 52 శాతానికిపై బడి ఉన్న బీసీలను బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో 75 సంవత్సరాల నుంచి మోసం చేస్తూనే ఉన్నారని మండిపడ్డారు. ఉత్పత్తి కులాలుగా ఉన్న బీసీలను విస్మరించడం సరికాదని అన్నారు. మా వాటా మాకు వచ్చే దాకా పోరాటం చేస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. సమావేశంలో నాయి బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి మందపెల్లి శ్రీనివాస్, వడ్డెర సంఘం అధ్యక్షులు వెంకటేష్, గౌడ యువజన సంఘం అధ్యక్షులు గజానంద్ గౌడ్, బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రతపురం రమేష్, లక్ష్మీకాంత్, జంగు బాపు, ప్రేమకళ, రావుల పోచన్న, చత్రపతి, అరవింద్, రాజ్‌కుమార్, రిషి, వివిధ బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం



నవతెలంగాణ-నిర్మల్

మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రోజురోజుకూ మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరుగుతున్నాయన్నారు. ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. మహిళల సంరక్షణకు సమగ్ర చట్టాలు తీసుకు రావాలన్నారు. మాహిళల సమస్యలపై ఐద్వా నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. జిల్లాలో బడుగు, బలహీన వర్గాల మహిళలు, ప్రజలకు అండగా ఉంటామన్నారు.

జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ఐద్వా జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా నైతం సుజాత, ఉపాధ్యక్షులుగా బి.సుజాత, రాజమణి, ప్రధాన కార్యదర్శిగా సోని, సహాయ కార్యదర్శిగా మల్లవ్వ, లక్ష్మి సభ్యులుగా మమత, గంగామణి, ఒల్లెపు సుజాత ఎన్నికయ్యారు.

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెనే..

- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

3 నెలల పెండింగ్ వేతనాలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రెండు, మూడు రోజుల్లో పరిష్కరించకుంటే సమ్మె తప్పదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ మున్సిపల్ అధికారులను హెచ్చరించారు. శనివారం యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ ఎంప్లాయిస్ సంఘం కార్మికుల గౌరవ అధ్యక్షుడు కుంటాల రాములు అధ్యక్షతన కార్మికుల సమస్యలపై జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న సానిటేషన్ కార్మికులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత 3 నెలల నుండి వేతనాలు ఇవ్వకుండా కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. గత 9, 10 నెలల క్రితమే ఇవ్వాల్సిన ఏరియర్స్ ఇప్పటి వరకు అధికారులు ఇవ్వలేదని అన్నారు. అలాగే పీఎఫ్, ఈఎస్ఐ కట్ చేస్తున్నామంటున్నారే తప్ప వాటికి సంబంధించిన కార్డ్స్ ఇవ్వడం లేదని అన్నారు. కార్మికుల ఆరోగ్య రీత్యా ప్రతిరోజు ఇవ్వాల్సిన బెల్లం, కొబ్బరి నూనె, బ్లౌజ్‌లు, షూస్, మస్కులు అన్ని రకాల వస్తువులు ఇవ్వడం లేదన్నారు. పండుగ ఆర్జిత సెలవులు, ప్రసూతి సెలవులు ఇవ్వడం లేదని అన్నారు.

వెంటనే జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి సమ్మెకు పోతామని తెలియచేశారు. కార్యక్రమంలో నాయకులు మురళి, గూండాల రమేష్, గణపతి, లక్ష్మీ రమేష్, శాంత, రఘు, గణేష్, సుజాత పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-కడెం

మండల కేంద్రంలోని ఇటీవల చిన్న బెల్లాల్ వద్ద రోడ్డు ప్రమాదంలో కడెంకు చెందిన సయ్యద్ సమి, మొహమ్మద్ జీహాన్, యువకులు మృతి చెందిన విషయం తెలిసిన ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ శనివారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం పిట్టల లక్ష్మణ్ కూతురు అనూష వారం రోజుల క్రితం పసిరికలతో మరణించిన విషయం తెలుసుకుని వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు జీవన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మెన్ కానూరు సతీష్, నిర్మల్ జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ రఫీక్ పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR.AT ADILABAD
ARB.No. 189 of 2023

Between:-
Sanviceshri Chit Fund Private Limited, Mancherial Branch.
.... Disputant
And
OLAPU RAJITHA & Others
...Opponets
To
OP-3 MANTHENA GOPAL, S/o.POCHAIAH, Age:39 yrs., Oce: Trammer, RK-7 Incl.. Emp.Code. 02373598, Srirampur Area, R/o Q.No.SD-479, Bhagathsingh nagar, Po.Ramakrishnapur, Mdl.Mandamarri, Dist:Mancherial-504301.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money i.e. **Rs.2,70,973.00** and the same is posted for your appearance in the said Court on the **22-07-2023** by 11:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.If
//By the Order of the Court //
Place: Mancherial.
Date: 01-07-2023.
Sd/-
(Anumula Naresh)
Foreman for the Disputant
Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT ADILABAD
ARB No. 190 of 2023

Between:-
Sanviceshri Chit Fund Private Limited, Mancherial Branch.
...Disputant
And
MADAKA THIRUPATHI& Others
...Opponents
To
OP-1 MADAKA THIRUPATHI, S/o.POSHAM, Age: 36 yrs., Occ:Agriculture; R/o.H.No.2-44, Po.Arepally, Mdl.Jaipur, Dist Mancherial-504216.
OP-4 CHERLA MALLESH, S/o BHEEMAIAH, Age:50 yrs., Oce:Pump Operator, RKP-1A Incl., Emp.Code: 01000964, Mandamarri Area, R/o H.No.5-30/C, Krishna colony. Po.Srirampur colony, Mdl.Naspur. Dist Mancherial-504303.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above saiddispute for recovery of money i.e. **Rs.3,18,550.00** and the same is posted for your appearance in the said Court on the **22-07-2023** by 11:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
//By the Order of the Court //
Place: Mancherial.
Date: 01-07-2023.
Sd/-
(Anumula Naresh)
Foreman for the Disputant
Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ADILABAD
ARB.No. 188 of 2023

Between:-
Sanviceshri Chit Fund Private Limited, Mancherial Branch.
... Disputant
And
SABBANI MANISHA& Others
... Opponents
To
OP-1 SABBANI MANISHA, D/o.SRINIVAS, Age:26 yrs., Oce:Private Teacher, Mims Play School, Mancherial, R/o.H.No.15-9/10-6, Near Bread Factory, Old Mancherial, Po.& Mdl.Mancherial, Dist:Mancherial-504208.
OP-3 SABBANI RAJESHWARI, W/o,SRINIVAS, Age:46 yrs.. Occ:Attender, District Audit Office, Mancherial, Emp.Code. 1354990, R/o.H.No.15-9/10-6, Near Bread Factory, Old Mancherial, Po.& Mdl.Mancherial, Dist:Mancherial-504208.
OP-4 TARALA VIJAYA, W/o.VENKATESHWARLU, Age: 48 yrs. Occ:Junior Auditor, District Audit Office, Mancherial. Emp.Code 1357201, R/o H.No.18-217/10-5, C/o. Panakapati Krishna Mohan, Labour colony, Po.& Mdl.Mancherial, Dist:Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money i.e. **Rs.1.98,653.00** and the same is posted for your appearance in the said Court on the **22-07-2023** by 11:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// By the Order of the Court //
Place: Mancherial.
Date: 01-07-2023.
Sd/-
(Anumula Naresh)
Foreman for the Disputant
Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT ADILABAD
ARB.No. 187 of 2023

Between:-
Sanyieeshri Chit Fund Private Limited. Mancherial Branch.
...Disputant
And
PULLURI MAHESH & Others
...Opponents
To
OP-1 PULLURI MAHESH, S/o.ANKOOS, Age:42 yrs, Occ:EP Operator, KKOCP, Emp.Code. 01013179, Mandamarri Area, R/o.H.No.67-187, Nr.Shishu Mandir High School, 13 ward, MLA Line, 2-Zone, Po.& Mdl.Mandamarri, Dist:Mancherial.
OP-2 PALLAPU MALLESH, S/6.VENAKATA SWAMY, Age:43 yrs., Occ:EP Operator, KKOCP, Emp. Code. 02935984. Mandamarri Area, R/c.H.No.2-62, Vill.Kondapur (Vapa), Mdl.Kasipeta. Dist: Mancherial-504231.
OP-4 KALVALA NARSAIAH, S/o.MALLAIAH. Age:53 yrs., Oce SDL/LHD Operator.GDK-7 LEP. Emp.Code. 00993415; Ramagundam-2 Area, R/o.Q.No.D-1447,Jawaharnagar, Po.Godavari khani, Mdl Ramagundam, Dist Peddapally-505209.
OP-5 GUGULOTH BHAGAWAN, S/o.VASRAM, Age:47 yrs., Occ:Haulage Operator, GDK-7 LEP. Emp. Code. 00999348, Ramagundam-2 Area, R/o.Q.No.D-1587, Vittal nagar, Po.Godavarl khani, Mdl. Ramagundam, Dist Peddapally-505209.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company has instituted the above said dispute for recovery of money ile. **Rs.4,59,792.00** and the same is posted for your appearance in the said Court on the **22-07-2023** by 11:30 am. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// By the Order of the Court //
Place: Mancherial.
Date: 01-07-2023.
Sd/-
(Anumula Naresh)
Foreman for the Disputant
Mancherial.

దళారులను నమ్మి నిరుద్యోగులు మోసపోవద్దు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ కొందరు దళారులు నిరుద్యోగుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, ఉద్యోగాల ఎంపిక మొత్తం రాష్ట్ర అధికారుల సమక్షంలో పారదర్శకంగా జరుగుతుందని దుర్గం మ్యాన్ పవర్ సొసైటీ చైర్మెన్ దుర్గం శేఖర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా దుర్గం శేఖర్ మాట్లాడుతూ 2023-2024 విద్యా సంవత్సరానికి ఉద్యోగ ఖాళీల నిమిత్తం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కొందరు దళారులు నిరుద్యోగుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్టు తమకు సమాచారం అందిందని, అలాంటి వారిని ఆధారాలతో సహా తమకు ఫిర్యాదు చేయాలని కోరారు. సదరు వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తున్నాయని అన్నారు. ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికీ రిజిస్ట్రేషన్ చేసుకొని అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-కడెం

ఇంద్రవెల్లి మండలంలోని ధనోర(బి) గ్రామానికి చెందిన కుడిమేత జంగుబాయిని అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆదివాసీ బీర్ధ్ గోండ్ యువసేన నాయకులు డిమాండ్ చేశారు. కడెం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి, కార్యాలయ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మృతురాలికి ఒక కుమారుడు ఉన్నందున అతనికి 5 ఎకరాల భూమి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వ ఉద్యోగంతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెందోర్ దత్తు రాందాస్, వెంకటేష్, రవీంధర్, భీంరావ్, శ్రీనివాస్, కిరణ్ పాల్గొన్నారు.

నూతన మండలాల ఏర్పాటుపై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లాలో మరో మూడు నూతన మండలాల ఏర్పాటుకై సీఎం కేసీఆర్ హామీ ఇవ్వడంతో నూతన మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగానే జైనథ్ మండలంలో సాత్నాల, బోరజ్ రెండు నూతన మండలాల ఏర్పాటుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్నకు ఆయా మండలాల ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి శనివారం తరలివచ్చిన జైనథ్ మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజలు ఎమ్మెల్యేకు శాలువా కప్పి, పూల బొకేలు అందించి, స్వీట్ తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని అతిపెద్ద మండలమైన జైనథ్‌లో మరో రెండు కొత్త మండలాల ఏర్పాటుకు ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఆసిఫాబాద్ జిల్లా వచ్చిన సీఎం కేసీఆర్‌కు కొత్త మండల కోసం ఎమ్మెల్యే జోగు రామన్న విన్నవించడంతో నూతన మండలాలకు సీఎం హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఎంపీని కలిసిన టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

టెలికాం అడ్వైజరీ కమిటీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సభ్యునిగా తనను నియమించినందుకు బీజేపీ నాయకులు దినేష్ కుమార్ మాటోలియా ఎంపీ సోయం బాపురావుకు శనివారం కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యునిగా నియమితులైన నేపథ్యంలో శనివారం ఆదిలాబాద్‌లో ఎంపీ సోయం బాపురావును కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ, దినేష్ మాటోలియాను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుహాసినిరెడ్డి, జీవి రమణ, లాలా మున్న, వేదవ్యాస్, రాళ్లబండి మహేందర్, భీమ్‌సేన్ రెడ్డి, హనుమాండ్లు, కరణ్ సింగ్ ఠాకూర్ పాల్గొన్నారు.

జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా ఎన్.హారిక బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా ఎన్.హారిక శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఉద్యోగులు ఆమెకు పూల మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎటీఓ రమేష్, ఎస్టీఓ రమణాచారి కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

జంగుబాయి కుటుంబానికి న్యాయం చేయాలి



నవతెలంగాణ-బోథ్

లైంగిక దాడితో హత్యకు గురైన ఇంద్రవెల్లికి చెందిన ఆదివాసీ మహిళ జంగుబాయి కుటుంబానికి న్యాయం చేయాలని సొనాల గ్రామంలో ఆదివాసీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆమె కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు మెస్రం భుమన్న, మారుతి, సీతారాం పాల్గొన్నారు.